## 16th Round of India-Israel Foreign Office Consultations

December 07, 2020

## భారత్-ఇజ్రాయెల్ విదేశాంగ కార్యాలయాల 16వ రౌండ్ సంప్రదింపులు

డిసెంబర్ 07, 2020

1. భారత్-ఇజ్రాయెల్ విదేశాంగ కార్యాలయాల మధ్య 16వ రౌండ్ సంప్రదింపులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 7 డిసెంబర్ 2020న జరిగాయి. భారత్ తరఫున సెక్రటరీ (సీపీవీ & ఓఐఏ) శ్రీ సంజయ్ భట్టాచార్య మరియు ఇజ్రాయెల్ తరఫున విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎలాన్ ఉస్పిజ్ దీనికి నేతృత్వం వహించారు.

2. ఇరు దేశాల మధ్య ప్రస్తుతం నెలకొన్న సహకారానికి సంబంధించి, మరీ ముఖ్యంగా రక్షణ మరియు భద్రత, వ్యవసాయం, శాస్త్ర-సాంకేతికత, నవకల్పనలు మరియు స్టార్టప్‌లు, ఇంధనం, బోధనపరమైన భాగస్వామ్యం, వాణిజ్యం మరియు పరస్పర పెట్టుబడులను పెంచడం వంటి వ్యూహాత్మక రంగాల్లో పురోగతిని ఇరు పక్షాలు సమగ్రంగా సమీక్షించాయి.

3. వ్యవసాయంలో ఉమ్మడిగా నెలకొల్పిన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్, బుందేల్‌ఖండ్ ప్రాంతంలో నీటి సంరక్షణకు సంబంధించిన పైలట్ ప్రాజెక్టు అలాగే ప్రత్యేకమైన సాంకేతికతల సహ-అభివృద్ధికి ఇంక్యుబేషన్ తోడ్పాటును అందించడం కోసం అహ్మదాబాద్‌కు చెందిన ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ టెక్నాలజీ (ఐక్రియేట్) మరియు ఇజ్రాయెల్ స్టార్టప్ నేషన్స్ సెంట్రల్ (ఎస్ఎన్‌సీ) మధ్య సన్నిహితమైన భాగస్వామ్యం వంటి విజయగాధలను ఈ సందర్భంగా వారు కొనియాడారు.

4. భారత్-ఇజ్రాయెల్ ఇండస్ట్రియల్ ఆర్ అండ్ డీ మరియు టెక్నలాజికల్ ఇన్నోవేషన్ ఫండ్ (ఐ4ఎఫ్), అలాగే ఉమ్మడిగా బోధన మరియు శాస్త్ర పరిశోధన కార్యకలాపాలను నిర్వహించేందుకు గాను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ)-ఇజ్రాయెల్ సైన్స్ ఫౌండేషన్ (ఐఎస్ఎఫ్) ఫండ్‌లు సహాయకరమైన పాత్రను పోషిస్తున్నాయని ఇరు పక్షాలు ఉద్ఘాటించాయి.

5. కోవిడ్-19 మహమ్మారి ప్రభావాన్ని ఎదుర్కోవడంలో తమతమ జాతీయ విధానాలు అలాగే వైద్య మరియు టెస్టింగ్ పరికరాల పరిశోధనలో ప్రస్తుత భాగస్వామ్యం గురించి కూడా ఈ సందర్భంగా చర్చించారు.

6. పరస్పర ప్రయోజనం కలిగిన ప్రాంతీయ మరియు అంతర్జాతీయ అంశాలపై ఇరు పక్షాలు కూలంకషంగా అభిప్రాయాలను పంచుకున్నాయి.

7. క్రమం తప్పకుండా ఇరు దేశాల ప్రతినిధుల పర్యటనలు, సంప్రదింపుల ద్వారా సంబంధాలను పెంపొందించుకోవడానికి ప్రాధాన్యం ఇవ్వాలని వారు అంగీకరించారు, అలాగే పరస్పరం అనుకూలమైన తేదీలో తదుపరి రౌండ్ విదేశాంగ కార్యాలయ సంప్రదింపులను జరిపేందుకు అంగీకారం కుదిరింది.

**న్యూఢిల్లీ**
**డిసెంబర్ 07, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.